## పరమేశ్వరుని మహావిష్ణువు పూజించిన రోజు

కార్తీక మాసానికి ఎంతో వైశిష్ట్యం ఉంది. శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడతాయి. నవంబరు 23 శుక్రవారం... అంటే రేపు వైకుంఠ చతుర్ధసి. ఈ రోజుకి ఓ ప్రత్యేకత ఉంది. ఈ దినాన శ్రీ మహావిష్ణువు వైకుంఠాన్ని వదిలి వారణాసిలోని పరమేశ్వరుని పూజించినట్లు పురాణ కథనం.

ఈ పుణ్యదినాన శివాలయాలకు వెళ్లి దీపారాధన చేయటం మంచిది. అంతేకాదు ఈ రోజున పరమేశ్వరుని ప్రదోష కాలంలో అభిషేకించటం, మారేడు దళాలతో పూజించటం, దీపదానం చేయటం శుభఫలితాలనిస్తాయని విశ్వాసం.